ప్రజల మాట ప్రగతి బాట

సిద్దిపేట నియోజకవర్గం



చిన్నకోడూరు : మేడిపల్లిలో ఏకగ్రీవ మద్దతు పత్రాన్ని అందుకుంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ, ఎంపీపీ మాణిక్యరెడ్డి



సిద్దిపేట : మంత్రి హరీశ్‌రావుకు మద్దతు పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులకు అందజేస్తున్న యువజన సంఘాల సభ్యులు



సిద్దిపేట : 25వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ శ్రేణులు

## హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో

# గెలిపించాలి

- నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ఎన్నికల ప్రచారం
- మద్దతు పత్రాలు అందజేసిన పలు కుల సంఘాలు

సిద్దిపేట నియోజవర్గంలో ఎన్నికల పర్వం జోరందుకున్నది. శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆపదలో అన్న అంటే పలికే నాయకుడు.. సిద్దిపేటను అన్నిరంగాల్లో అభివృద్ధికి చేసిన మంత్రి హరీశ్‌రావుకు పలు కుల సంఘాలు, గ్రామాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. సిద్దిపేటలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్‌లో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి ప్రచారం చేశారు. చిన్నకోడూరు మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

–నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 18



నంగునూరు: కోనాయిపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ : బుస్సాపూర్‌లో హాజరైన జనం



నారాయణరావుపేట : బంజేరుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ : బుస్సాపూర్‌లో మాట్లాడుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ సదాశివరెడ్డి



సిద్దిపేట : మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సుకు ఏకగ్రీవ మద్దతు పత్రం అందజేస్తున్న ఎంబీసీ కుల సంఘం సభ్యులు



సిద్దిపేట: మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సుకు ఏకగ్రీవ మద్దతు పత్రం ందజేస్తున్న సిద్దుల కుల సంఘం సభ్యులు



సిద్దిపేట టౌన్ : ప్రచార పర్వంలో భాగంగా ఇస్త్రీ చేస్తూ మంత్రి హరీశ్‌రావుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి



ఓటరు సమాచార చీటీని, కరపత్రాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 18 : ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా నిర్భయంగా ఓటు వేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ఓటరు అవగాహన కరపత్రాన్ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి జిల్లాలోని ఇంటింటికీ ఎన్నికల బూత్ లెవెల్ అధికారుల ద్వారా ఓటరు సమాచార చీటీని పంపిణీ చేస్తున్నామని, దానితోపాటు ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ వారు పంపిన ఓటరు అవగాహన కరపత్రాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో బీఎల్వో కలెక్టర్‌కు ఓటరు సమాచార చీటీ, అవగాహన కరపత్రాన్ని అందజేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 18 : చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పిల్లల హక్కులను ఆయన వివరించారు. విద్యార్థులు బట్టి విధానానికి పూర్తిగా స్వస్తి పలకాలని, అప్పుడే ఉన్నతంగా ఎదగవచ్చన్నారు. అంతకు ముందు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రణవి, నిహారిక, సబ మేహావిష్, అక్షయ,సాయికృష్ణ, నేహా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జిలు మురళీమోహన్, స్వాతిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూట్ బ్యాగులపై ఉచిత శిక్షణ

సిద్దిపేట టౌన్, నవంబర్ 18 : మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో శాస్త్రిత్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో జూట్‌బ్యాగ్‌ల తయారీకి ఉచిత శిక్షణ శిబిరాన్ని డిసెంబర్ 4 సిద్దిపేటలో ప్రారంభిస్తున్నామని పోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం సుదర్శన్ శనివారం తెలిపారు. సిద్దిపేటలో ఉచిత శిక్షణ శిబిరం నాలుగు వారాలు ఉంటుందన్నారు. ఇందులో మహిళలకు జూట్ లంచ్ బ్యాగ్, జూట్ పర్స్, జూట్ ఫైల్స్, జూట్ లగేజ్ బ్యాగ్స్ ఇలా పది రకాల వాటిని నేర్పిస్తామన్నారు. ఉచిత శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. జూట్ బ్యాగుల వ్యాపారం ఎలా ప్రారంభించాలో కూడా బోధిస్తామన్నారు. వివరాలకు 8978649108 నంబరును సంప్రదించాలని కోరారు.

## అభ్యర్థులు వ్యయం వివరాలను సమర్పించాలి

### వ్యయపరిశీలకుడు వెంకదేశ్‌బాబు




సిద్దిపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల వ్యయ వివరాలను పరిశీలిస్తున్న పరిశీలకుడు

సిద్దిపేట, నవంబర్ 18 : సిద్దిపేట అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తమ వ్యయ వివరాలను సమర్పించాలని సిద్దిపేట అసెంబ్లీ వ్యయ పరిశీలకుడు వెంకదేశ్‌బాబు అన్నారు. శనివారం సిద్దిపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తరపున పార్టీ ఏజెంట్లు హాజరై తమ వ్యయాన్ని సమర్పించారు. హాజరు కాని అభ్యర్థులకు వ్యయ పరిశీలకుడు వెంకదేశ్‌బాబు నోటీసులు జారీ చేయాలని రిటర్నింగ్ అధికారి రమేశ్‌బాబును ఆదేశించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.